# నగరనిజం

అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

www.nagaranijam.com

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 335 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 22 శనివారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## ఆర్థికాభివృద్దే మహిళా సమాఖ్య లక్ష్యం

- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





నారాయణపేట,ఫిబ్రవరి 21, ( నగర నిజం ):అన్నిరంగాల్లో మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేటలో ఇవాళ(శుక్రవారం) మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం ప్రగాఢంగా నమ్ముతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీ డీకే అరుణ స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, మంత్రులు సీతక్క, శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరైన ఈ పర్యటన కార్యక్రమానికి ఇన్చార్జిగా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వ్యవహరించారు.

**• మహిళలను కోటీశ్వరులను చేస్తాం**

తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో మహిళా శక్తి 67 లక్షల మంది ఉన్నారని చెప్పుకొచ్చారు. 600 ఆర్టీసీ బస్సులకూ మహిళలను యజమానులను చేశామని గుర్తుచేశారు. వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి శిల్పారామం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసి ఇచ్చామన్నారు. త్వరలోనే మహిళా స్వయం సహాయక సంఘాలకు ఏడాదికి రెండు చీరలు కానుకగా ఇవ్వనున్నామని ప్రకటించారు. సొంత ఆడబిడ్డలకు అందించినట్లు నాణ్యమైన చీరలను అందించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**• పాఠశాలలపై ప్రత్యేక దృష్టి..**

రూరల్, అర్బన్ అనే తేడా లేదు.. తెలంగాణలో మహిళలంతా ఒక్కటే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకుందామని తెలిపారు. మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మహిళల అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. నిధులు తాము ఇస్తాం.. నిర్వహణ మీరు చేయాలని అన్నారు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహించుకుంటామో బడిని కూడా అలాగే నిర్వహించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం రికార్డులు బద్దలుకొట్టిన 'బుజ్జగింపు' రాజకీయం

- బిజెపి అధికార ప్రతినిధి తెలంగాణ మీడియా ఇంచార్జ్ ఎన్ వి సుభాష్



హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నగరనిజం న్యూస్ ): ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అపూర్వమైన "బుజ్జగింపు" చర్యలుగా అభివర్ణించినందుకు రాష్ట్ర బిజెపి ఈరోజు తీవ్ర విమర్శలు చేసింది. లేబర్ డిపార్ట్‌మెంట్ కమీషనర్ ఇటీవల జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జి తీవ్రంగా పదజాలంతో కూడిన ప్రకటనలో ఖండించారు. ప్రభుత్వ ఉత్తర్వు, దుకాణాలు మరియు స్థాపనల చట్టం ప్రకారం రంజాన్ ఉత్సవాల అంతటా–మార్చి 2 నుండి మార్చి 31 వరకు–24 గంటలు తెరిచి ఉంచడానికి వ్యాపార గృహాలను అనుమతిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మేరకు చొరబడ్డాయో ఈ నిర్ణయం స్పష్టంగా తెలియజేస్తోందని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.నిన్న, మైనారిటీ ముస్లిం కమ్యూనిటీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులను వారి ఉపవాసాన్ని విరమించుకోవడానికి ఒక గంట ముందుగానే బయలుదేరడానికి ఒక మినహాయింపు ఇవ్వబడింది మరియు నేడు, వ్యాపార సంస్థలు 24/7 కార్యాచరణ మినహాయింపును పొందుతున్నట్లు మేము చూస్తున్నాము."ఇలాంటి మినహాయింపులు గతంలో హైదరాబాద్ పాతబస్తీకి మాత్రమే పరిమితమైనప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి చర్యలను విస్తరించాలనే నిర్ణయం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ప్రతినిధి ఉద్ఘాటించారు. "ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాలలో సహేతుకమైన వసతికి మా పార్టీ మద్దతు ఇస్తుండగా, వివిధ జనాభా సమ్మేళనాలు ఉన్న ప్రాంతాలకు ఈ మినహాయింపులను విస్తరించడం పూర్తిగా అభ్యంతరకరం" అని ఆయన అన్నారు.ఈ విధానాన్ని పూర్తిగా అమలు చేయడం వల్ల లా అండ్ ఆర్డర్ సవాళ్లకు దారి తీయవచ్చని, ముఖ్యంగా కొద్దిమంది మైనారిటీ ముస్లింలు మాత్రమే నివసించే హిందూ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో అతను మరింతగా హెచ్చరించాడు. "ఇటువంటి చర్యలు అర్ధరాత్రి సమయంలో కొంతమంది దుర్మార్గుల ద్వారా అంతరాయం కలిగించే ప్రవర్తనను ప్రోత్సహిస్తాయి, మా చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలపై అనవసరమైన భారాన్ని మోపవచ్చు" అని ప్రతినిధి తెలిపారు.అన్ని వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఒక వర్గానికి వ్యతిరేకంగా మరొక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వని సమాన విధానాలను సమర్థించడానికి బిజెపి కట్టుబడి ఉంది. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా న్యాయం, సామరస్యాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని పార్టీ కోరుతోంది.

## తెలంగాణ జన సమితి ఖమ్మం నగర కమిటీ ఎన్నిక

- ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులుగా బెల్లంకొండ నాగేశ్వరరావు, మహ్మద్ పాషా



ఖమ్మం :ఫిబ్రవరి 21,(నగర నిజం బ్యూరో):ఖమ్మం నగరం ఖానాపురం హవేలీలో నిన్న తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకరరావు ఆధ్వర్యంలో ఖమ్మం నగర కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఖమ్మం నగర అధ్యక్షుడిగా తెలంగాణ ఉద్యమకారుడు బెల్లంకొండ నాగేశ్వరరావు కార్యదర్శిగా షేక్ మహ్మద్ పాషా ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 60 డివిజన్లలో కమిటీలు ఏర్పాటుచేసి తెలంగాణ జన సమితి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి పదవులు అప్పగించిన జిల్లా ఇన్చార్జ్ గోపగాని శంకర్రావుకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరరామ్ సార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## విప్లవ పార్టీ నిర్మాణానికి కృషి చేయండి

- పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్
- ఇకమీదట పార్టీ అనుభంద ప్రజా సంఘాలు పాత పేర్లతోనే కొనసాగించాలని తీర్మానం.
- ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని ఎత్తిపట్టాలని పిలుపు.



సూర్యాపేట ఫిబ్రవరి 21 (నగరనిజం న్యూస్) విప్లవం విందు బోజనం కాదని, అది ఎన్నో కష్ట నష్టాల గుండా కొనసాగే పోరాటం అని, అలాంటి పోరాటానికి బలమైన విప్లవ సిద్దాంతంపై ఆదారపడిన విప్లవ పార్టీ నిర్మాణ అవసరాన్ని గుర్తించి, తీవ్రంగా శ్రమించాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం పార్టీ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ అధ్యక్షతన సూర్యపేటలో పార్టీ ముఖ్యుల సమావేశం జరిగింది. సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) రాంచంద్రన్, సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి మూడు విప్లవ సంస్థలు సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా ఐక్యమై డిసెంబర్–31, 2024 నాటికి సంవత్సరం పూర్తయిందని ప్రబాకర్ వెల్లడించారు. వ్యక్తిగత రాజకీయ అవకాశవాదులను, పదవి వ్యామోహ పరులను పార్టీ నుండి తొలగించడం వలన నేడు చంద్రపుల్లారెడ్డి పార్టీ బలమైన పార్టీగా నిలిచిందని పేర్కొన్నారు. పార్టీ, ప్రజాసంఘాల అభివృద్ధిలో ప్రతి పార్టీ సభ్యుడు కష్ట పడుతున్నాడని వెల్లడించారు. ఐక్యతలో బాగంగా సంవత్సరం కిందట పార్టీ ప్రజా సంఘాలకు ముందు "భారత" అని నిర్ణయించామని, మేదావులు, సానుభూతి పరుల సూచనల మేరకు ఇకమీదట ప్రజా సంఘాల ముందు భారత అనే పదాన్ని తొలగించి, పాత పేర్లతోనే ప్రజాసంఘాలను కొనసాగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఏదైన సరే ఆచరణ ద్వారానే సాధ్య మవుతుందని అన్నారు. అందులో బాగమే ఈ మార్పు అని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం ఆదివాసి ప్రజలపై కక్ష గట్టి, మావోయిస్టుల పేరుతో అంతిమ యుద్దాన్ని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతిమ యుద్ధం ప్రజలదే కానీ, నరేంద్రమోదీ, అమిత్ షాలది కాదని ఎండగట్టారు. ఇలాంటి క్రమంలో అడవిలో ఉన్న అపారమైన నిది, నిక్షేపాలను బడా కార్పొరేట్ సంస్థల పెద్దలైన ఆదానీ, అంబానీలకు దోచిపెట్టే కుట్రలో బాగమే ఆదివాసులను, మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో వందలాదిమందిని కాల్చి చంపుతున్నదని అన్నారు. 2026, జూన్ లోపల మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని మతతత్వ కాషాయ ప్రభుత్వం కలలు గంటుకున్నదని, ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం ఉన్నంత కాలం నగ్జల్ బరి పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయనే విషయాన్ని నరేంద్రమోదీ, అమిత్ షాలు గుర్తించాలని కోరారు. ఇప్పటికైన ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలకు తెరలేపాలని డిమాండ్ చేశారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం మార్చి–8ని, ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఎత్తిపట్టాలని మల్లెపల్లి ప్రబాకర్ పిలుపునిచ్చారు. ఈపై కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పీఓడబ్ల్యూ(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, తెలంగాణ రైతు–కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయలు, భక్త కనక దశజయంతి వేడుకలు

- టీజీ వెంకటేష్ చేతులు మీదుగా డాక్టర్ నాగేష్ కురువకు జాతీయ పురస్కారం ప్రదానం



కర్నూలు ఫిబ్రవరి 21 (నగరనిజం న్యూస్) : కర్నూలు జిల్లా పరిషత్ లో ఎంపీపీ హాలో జాతీయ స్థాయి లో శ్రీ కృష్ణ దేవరాయలు 555 జయంతి మరియు భక్త కనక దశ 535 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ చేతులు మీదుగా కళ సంస్కృతి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ నాగేష్ కురువ శ్రీకృష్ణ దేవరాయలు జయంతి మరియు భక్త కనకదాసు జయంతి ఇద్దరి కలిపి కలిపి జాతీయ పురస్కారం 2025 అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా నాగేష్ కురువను గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నాగేష్ కురువ మాట్లాడుతూ త్వరలో తెలంగాణలో హైదరాబాదు ఎన్టీ రామారావు కళా సంస్కృతి భవనంలో బి ఎన్ డి ఎస్ ఆర్ కే ఎల్ కళా సంస్కృతి సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నాగేష్ కురవ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉన్న అన్ని కలలు ప్రోత్సహించి త్వరలో అవార్డు జాతీయ పురస్కారం అవార్డు త్వరలో డేటు ప్రకటిస్తామని తెలిపారు.శ్రీకృష్ణదేవరాయలు జయంతి మరియు భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో మాజీ డిప్యూటీ తాసిల్దార్ సైదు రోషన్ వల్లి గారు సోషల్ సర్వీస్ ఉమెన్ రైట్స్ ప్రొడక్షన్ ఆఫ్ పీపుల్ నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ యు జ్ఞానవతి, తెలంగాణ గవర్నమెంట్ టీచర్. కురుమ వెంకటేష్, సినిమా యాక్టర్ తెలంగాణ మేడిశెట్టి వెంకటేష్,మహారాష్ట్ర దీక్షిత్ గాన గంధర్వుడు. టీవీ సీరియల్ నటి అని వర్షా రెడ్డి. సినిమా ఆర్టిస్ట్ శ్రీనివాసులు, మధ్యప్రదేశ్ కళాకారులు సినిమా డైరెక్టర్ సత్యనారాయణ, కర్ణాటక రాష్ట్రం సోషల్ ఆక్టివ్ అనంతశర్మ, కర్నూలు నగరం కర్నూలు జిల్లా గవర్నమెంట్ టీచర్ సోషల్ సర్వీస్ కురువ కృష్ణ , ఆర్ఎంపీ డాక్టర్ డియర్ సినిమా ఆర్టిస్ట్ చంద్ర , ఉత్తర ప్రదేశ్ ఆర్ఎంపీ డాక్టర్ సోషల్ సర్వీస్. షార్ట్ ఫిలిం డైరెక్టర్ సందీప్ శ్రీనివాసులు, సినిమా యాక్టర్ హీరో లాల్ గారు సినిమా ఆర్టిస్టు రాధా గారు డ్రామా ఆర్టిస్ట్ గవర్నమెంట్ టీచర్ నిర్మల్ గారు సత్యవతి, డ్రాయింగ్ ఆర్టిస్ట్ సోషల్ సర్వీస్ రాఘవేంద్ర చారి. సినిమా ఆర్టిస్ట్ కే.ఆర్.పి రాజు, సినిమా ఆర్టిస్టు కె ఆర్ పి హాని వర్ష రెడ్డి , హ్యూమన్ రైట్స్ చంద్రకళ,. ఎండి ఇర్ఫాన్ , సినిమా ఆర్టిస్ట్ సోషల్ సర్వీస్ సినిమా ఆర్టిస్ట్ కాస్ట్ డిజైనర్ సలీం భాష , సినిమా గాయకుడు కైరుప్పల షఫీ ఉల్లా లతో పాటు 100 మందికి జాతీయ స్థాయిలో అవార్డు ప్రధానం చేయడం జరిగినది.

## ఖమ్మం జిల్లా సహాయ కార్మిక కమిషనర్‌కి వినతి పత్రం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం :ఫిబ్రవరి 21,(నగర నిజం ప్రతినిధి) ఖమ్మం జిల్లా సహాయ కార్మిక కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని పలు రకాల పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కార్మికులకు ఏదైనా అపాయం జరిగితే వారికి లేబర్ ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డులు పై సరైన అవగాహన లేక ఇబ్బందులకు గురవుతున్నారు.కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డులు గురించి చాలా మందికి అవగాహన లేదు.కావున అట్టి కార్మికులకు సరైన అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి ఒక్కరికీ లేబర్ ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డులు ఇప్పించగలరని ఖమ్మం జిల్లా సహాయ కార్మిక కమిషనర్ గారికి వినతి పత్రం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి, కొక్కు.రాజు,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ సర్దార్ హుస్సేన్ భట్టు రాజేంద్ర నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక





ఖమ్మం :ఫిబ్రవరి 21,(నగర నిజం ప్రతినిధి ):తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ సర్దార్ హుస్సేన్ భట్టు రాజేంద్ర నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్ రావు సమక్షములో ఖానాపురం హవేలి నూర్ రెసిడెన్సిలో జిల్లా జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి పార్టీ నిర్మాణంలో భాగంగా ఈ సమావేశంలో పార్టీ మండల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం నగర అధ్యక్షులుగా బెల్లంకొండ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా షేక్ మహ్మద్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బయ్యారం ఉక్కు కర్మాగారము నిర్మించాలని ది.24.02.2025న జరిగే అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు తెలుపుతుందని అలాగే అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని తీర్మానించారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం కేటాయించాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ సమావేశములో తీర్మానించినారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఇంచార్జి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ నూతన కార్యవర్గం అందరూ పార్టీ కొరకు శక్తి వంచన లేకుండ కృషిచేయాలని పార్టీ నిర్మాణముపై దృష్టిపెట్టి ప్రజా సమస్యలను పరిష్కారాల కొరకు పనిచేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ మాట్లాడుతూ నాకు జిల్లా అధ్యక్షులుగా ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రో.కోదండరామ్ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఖమ్మం జిల్లా లో టీజేఎస్ పార్టీ కృషిచేస్తామని అన్నారు.

# అమ్మను అమ్మభాషను ఎప్పటికీ మరవద్దు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి ఎ. రమేష్




నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 21 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) అమ్మను, అమ్మభాషను ఎప్పటికీ మరవద్దని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొనిశు క్రవారం స్థానిక సత్యసాయి సేవా మందిరంలో ' తెలంగాణ తెలుగు సబ్జెక్టు ఫోరం మరియు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రమేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. మాతృభాషలో మాట్లాడుట వలన భావ వ్యక్తీకరణ చక్కగా చేయగలుతారని, ప్రతి విదార్థి తెలుగు రాయడం,చదవడం తప్పనిసరి నేర్చుకోవాలని, అందరు తెలుగు ఉపాధ్యాయులు విశేషకృషి చేయాలని డి.ఈ.ఓ పేర్కొన్నారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ... తెలుగు భాష మహోన్నతమైనదని ఎందరో కవులు భాషను సుసంపన్నంచేశారని వారి పరంపరను అలాగే కొనసాగించాలని కోరారు. పండిత పరిషత్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుంచే పిల్లలో సృజనాత్మక శక్తిని పెంపొందిస్తూ కవులుగా, రచయితలుగా తీర్చిదిద్దుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందు తరాలకు అందించాలని కోరారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పరీక్షల్లో ప్రథమ బహుమతి:(1) కే భారతి జడ్పిహెచ్ఎస్ శిరసవాడా, ఏం లావణ్య కేజీబీవీ పదర, ద్వితీయా బహుమతి:జి మేఘన కేజీబీవీ బిజినపల్లి, తృతీయా బహుమతి: కే గాయత్రి జడ్.పి.హెచ్.ఎస్ సిరిసవాడ, నగదు బహుమతి, మెమొంటో, ప్రశంసాపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో ఆర్ యూ పి పి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంఓ కురుమయ్య, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, హెచ్ఎం సురేఖ, తెలుగు సబ్జెక్ట్ ఫోరం అధ్యక్షులు మల్లెకేడి రామోజీ, కార్యదర్శి గౌరోజు వెంకటేశ్వర్లు, ఆర్ యూ పిపి అధ్యక్షులు విజయకుమార్, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఆర్ యూ పి పి రాష్ట్ర కార్యదర్శులు చెనమోని లక్ష్మయ్య,భాస్కరా చారి, క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు వాస రాఘవేందర్, కార్యదర్శి ప్రసాద్, సత్యసాయి సేవా సమితి ఛైర్మన్ ఎలిమె ఈశ్వరయ్య, కోఆర్డినేటర్ మంద రమేష్, మరియు తెలుగు భాషోపాధ్యాయులు కె. జానయ్య, సురేందర్, జాన్య, మధుసూధన్ శర్మ , డాక్టర్ గుడేలి సీనయ్య, శేఖరయ్య, శ్రీనివాస్ గౌడ్ కోసం( సమన్వయం),సుదర్శన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫండమెంటల్ లిటరసీ ,న్యూమరాసి పైలెట్ ప్రాజెక్టు పై వీడియో కాన్ఫరెన్స్



మేడ్చల్ జిల్లా ఫిబ్రవరి 21(నగరనిజం ప్రతినిధి):శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా రాష్ట్రంలోని ఎంపికైన ఆరు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో (ఫండమెంటల్ లిటరసీ మరియు న్యూమరాసి) పైలెట్ ప్రాజెక్టును అమలు చేయడానికి సంబంధిత చర్యలను చర్చించారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు , జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్ కుమారి గారు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రారంభించబోయే ఈ పైలెట్ ప్రాజెక్టు కింద, జిల్లాలో ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది.ప్రత్యేకంగా రాష్ట్ర విద్యాశాఖ అందజేసే(ఫండమెంటల్ లిటరసీ మరియు న్యూమరాసి) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ సహాయంతో, భాషా మరియు గణిత సామర్థ్యాల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిలో సామర్థ్యాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించబడింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో వెంటనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదనంగా, మరికొన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని వివరించారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతికత సహాయంతో విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచే అవకాశం లభించనుంది. జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, మరియు సంబంధిత అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# గౌతం హైస్కూల్ విద్యార్థినికి ఒలంపియాడ్ లో ప్రధమ బహుమతి

- ప్రణవి ప్రతిభకు ప్రశంసల వెల్లువ
- అభినందించిన స్కూల్ యాజమాన్యం



ఖమ్మం :(నగర నిజం ప్రతినిధి)నేలకొండపల్లి (ఫిబ్రవరి 21):ఇండియన్ బ్రిల్లియంట్ ఒలింపియాడ్ ఐబిఓ తెలంగాణ నిర్వహించిన ఖమ్మం జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల విభాగంలో నేలకొండపల్లి మండలంలోని గౌతం హైస్కూల్ విద్యార్థిని గండు ప్రణవి తన ప్రతిభను చాటింది. 5వ తరగతికి చెందిన ప్రణవి ఈ పోటీలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుని తన తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. ఈ విభాగంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 520 మంది విద్యార్థులు పాల్గొనగా అందరిలోను ప్రణవి తన అపూర్వ సృజనాత్మకతను ప్రదర్శించి విజేతగా నిలిచింది ఐబిఓ నిర్వహకులు తెలిపిన వివరాల ప్రకారం మార్చి 6న హైదరాబాద్‌లోని త్యాగరాయ గాణసభ ఆడిటోరియంలో జరగనున్న కార్యక్రమంలో విజేతలకు అవార్డులు అందజేయనున్నారు ఈ సందర్భంగా గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కనపర్తి కోటేశ్వరరావు గౌతం హైస్కూల్ యాజమాన్యం ప్రణవిని ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్ చక్రి ఉపాధ్యాయులు విజయలక్ష్మి అనిత పద్మ శ్రావణ్ మొదలగువారు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుండి మదీనాకు ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభం

- హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరాలతో అనుసంధానం చేయడమే లక్ష్యమన్న ఎయిర్పోర్ట్ సీఈవో ప్రదీప్ పానికర్
- శంషాబాద్ నుండి మదీనాకు టేకాప్ తీసుకున్న తొలి విమానం











రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(నగరనిజం ప్రతినిధి):చారిత్రక నగరం హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాలతో అనుసంధానం చేయడమే లక్ష్యమని ప్రకటించారు శంషాబాద్ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పాణికర్. పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి చేసే లక్ష్యంతో హైదరాబాద్ నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రధాన నగరాలకు నేరుగా విమాన సర్వీసులను నడపడం జరుగుతోందని చెప్పారు. తాజాగా హైదరాబాద్ నుండి ప్రముఖ చారిత్రక నగరం మదీనాకు ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థ విమాన సర్వీసులు ప్రారంభించడం శుభసూచకమని సీఈవో ప్రదీప్ పాణికర్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నుండి మదీనాకు శుక్రవారం నుండి విమాన సర్వీసులను ప్రారంభించింది ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థ. ఈ సందర్భంగా మాట్లాడిన సీఈవో ప్రదీప్ పాణికర్.... హైదరాబాద్ నగరాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ నగరాలతో అనుసంధానం చేయడమే తమ లక్ష్యమని ప్రకటించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నుండి మదీనాకు ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థ విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఇదొక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. వారంలో మూడు రోజులు చొప్పున సోమ, గురువారం, శనివారం రోజుల్లో హైదరాబాద్ నుండి మదీనాకు ఇండిగో విమాన సర్వీసులు నడుస్తాయని సీఈవో ప్రదీప్ పాణికర్ వెల్లడించారు. ఈ కొత్త మార్గం అంతర్జాతీయ నెట్వర్క్ మరింతగా విస్తరిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని ఆధ్యాత్మిక నగరాల్లో ఒకటైన మదీనాకు హైదరాబాద్ అనుసంధానం కావడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ నుండి మదీనాకు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఈవో ప్రదీప్ పాణికర్ సూచించారు. దక్షిణాసియాతో పాటు ఆగ్నేయాసియా ప్రయాణికులకు వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ గ్లోబల్ హబ్ ద్వారా మరిన్ని ప్రయాణ సౌకర్యాలు కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు.

# టెలిగ్రామ్ మరియు వాట్సాప్ ఆధారిత అంతర్జాతీయ సైబర్ నేరం

- "క్రిప్టోకరెన్సీ ఇన్వెస్ట్‌మెంట్","మోర్గాన్ స్టాన్లీ" పేరు దుర్వినియోగం-సైబరాబాద్ పోలీసుల చేతికి నిందితులు

సైబరాబాద్ /నగరనిజం: టెలిగ్రామ్ , వాట్సాప్ ఆధారిత అంతర్జాతీయ సైబర్ నేరం క్రిప్టోకరెన్సీ పెట్టుబడి పేరుతో మోర్గాన్ స్టాన్లీ సంస్థగా నకిలీ ప్రవర్తన చేసి మోసం చేసిన నిందితులను సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. 2024 ఆగస్టులో నమోదైన కేసు (ప్రథమ సమాచారం నివేదిక 4868/2024) ప్రకారం, 47 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఫిర్యాదు మేరకు ఈ మోసం బయటపడింది.ఈ నేరాన్ని భారతీయ న్యాయపద్ధతి ప్రకారం 318(4) భాస్కర న్యాయ సంహిత, 66-డి మాహితీ సాంకేతిక చట్టం 2000-2008 కింద నమోదు చేశారు. బాధితుడు 55,066 యూఎస్‌డీటీ (రూ. 52,31,270) నష్టం చవిచూశాడు. ప్రధాన నిందితుడు పాథి మణికాంత (22 ఏళ్ల వయస్సు, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్) అరెస్టయ్యాడు. అతను క్రిప్టో వ్యాపారం, మ్యూల్ ఖాతాల లావాదేవీలతో పాటు చైనా దేశస్థులతో సంబంధాలు కలిగి ఉన్నాడు. హర్యాణాలో ఉన్న మిగతా నిందితులు పరారీలో ఉన్నారు.నిందితులు టెలిగ్రామ్ మరియు వాట్సాప్ (०44 యునైటెడ్ కింగ్‌డమ్ నంబర్లు) ద్వారా బాధితుడిని సంప్రదించి, నకిలీ మోర్గాన్ స్టాన్లీ క్రిప్టో పెట్టుబడి పథకం పేరుతో రోజుకు 20 శాతం లాభం వస్తుందని నమ్మబలికారు. బాధితుడు ఒక నెల పాటు డబ్బులు పెట్టుబడి పెట్టాడు. నిందితులు బైనాన్స్, క్యూకోయిన్, ట్రస్ట్ వాలెట్ వంటి క్రిప్టో వేదికల ద్వారా నిధులను తరలించారు.క్రిప్టో లావాదేవీలపై సైబర్ పోలీసులు ప్రత్యేకంగా విచారణ చేపట్టారు. ఈ నేరానికి చైనా, హాంకాంగ్, యునైటెడ్ కింగ్‌డమ్‌కు సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది. మ్యూల్ ఖాతాలను కొనుగోలు, సరఫరా కోసం చైనా నేరగాళ్లతో టెలిగ్రామ్ ద్వారా నిందితులు సంబంధాలు కలిగి ఉన్నారు. వ్యాపార గుర్తింపు పత్రాలు స్వాధీనం చేసుకున్నారు, ఇవి మ్యూల్ ఖాతాలను ప్రారంభించేందుకు ఉపయోగించారని అనుమానం.బాధితుని నష్టం రికవరీ కోసం బైనాన్స్ ద్వారా నిధులను నిలిపివేశారు. డబ్బు తిరిగి ఇచ్చేందుకు భారతీయ సైబర్ నేరాల సమన్వయ కేంద్రం, కేంద్ర హోంశాఖ క్రిప్టో పరిశోధన బృందం, ఆర్థిక నిఘా విభాగం సహాయం తీసుకోవచ్చు.

**ప్రజలకు హెచ్చరిక:**

రోజుకు 20 శాతం లాభం వంటి ఆకర్షణీయమైన పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెట్టకండి.
టెలిగ్రామ్/వాట్సాప్ ద్వారా వచ్చే పెట్టుబడి ఆఫర్లు నకిలీగా ఉండే అవకాశం ఉంది.
క్రిప్టోకరెన్సీ పెట్టుబడి ప్రమాదకరం, పెట్టుబడి పెట్టే ముందు సరిగ్గా పరిశీలించండి.
ఏదైనా మోసం జరిగినట్లయితే 1930 కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి.
క్రిప్టో లావాదేవీలు ప్రభుత్వ నియంత్రణలో లేవు, అందువల్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించండి.
సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండండి

# హైదరాబాద్‌లో ఫిబ్రవరి 24 నుండి అరేనా పోలో మహాసంగ్రామం






హైదరాబాద్, ఫిబ్రవరి 21(నగరనిజం) : హైదరాబాద్ పోలో మరియు రైడింగ్ క్లబ్ తన ప్రఖ్యాత పోలో మైదానంలో ఫిబ్రవరి 24 నుండి మార్చి 2 వరకు భారతదేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ అరేనా పోలో పోటీ నిర్వహించనుంది. ఈ మహాసంగ్రామంలో రెండు భారత జట్లతో పాటు ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్, స్పెయిన్, లక్సంబర్గ్, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా జట్లు పాల్గొంటాయి.మొత్తం 80 అత్యుత్తమ పోలో గుర్రాలను ఈ పోటీ కోసం సిద్ధం చేశారు. ప్రతి రోజు నాలుగు మ్యాచ్‌లు నిర్వహించబడతాయి, రాత్రి కాంతుల మధ్య ఈ పోటీలు జరగనున్నాయి. విజేతల కోసం మూడు ప్రధాన కేటగిరీల్లో పోటీ జరుగుతుంది: గెలాక్సీ కప్, ఏఎంఆర్ కప్, తెలంగాణ పర్యాటక కప్. అంతర్జాతీయ మహిళల పోలో పోటీ (గెలాక్సీ కప్ తుది పోటీ ముందు), 'సర్వోత్తముల పోటీ' (ఏఎంఆర్ కప్ తుది పోటీ ముందు), క్లబ్ కప్ (తెలంగాణ పర్యాటక కప్ తుది పోటీ ముందు) వంటి ప్రత్యేక ప్రదర్శన పోటీలు కూడా ఉంటాయి.పోటీ చివరి రోజు ప్రత్యేక పుట్టుబడి ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు. ఫిబ్రవరి 24న పోటీ వివరాలు, క్రీడాకారుల విశేషాలు, క్లబ్ ఘన చరిత్రను వివరించే ప్రత్యేక సంస్మరణ పత్రికను విడుదల చేయనున్నారు. ఈ పోటీ విజయవంతం కావడానికి సహకరించిన వార్తా సంస్థలు, దాతలకు నిర్వాహక సంఘం కృతజ్ఞతలు తెలిపింది. తెలంగాణ పర్యాటక శాఖ, గెలాక్సీ సంస్థ, ఏఎంఆర్, దీవ్యశక్తి స్థిరాస్తి సంస్థ, ఇన్వాబిట్, ఇంక్రెడ్ సంపద నిర్వహణ, శ్రూస్బరీ అంతర్జాతీయ విద్యాసంస్థ లాంటి సంస్థలు ప్రధాన దాతలుగా వ్యవహరిస్తున్నాయి.

# పన్నెండు నెలలలో ఎంతో అభివృద్ధి చేశాం

- అధికారంలోకి రాగానే 55 వేల ఉద్యోగాలు ఇచ్చాం.
- ఏడాదికి 5 లక్షల ఇండ్లు ఇస్తున్నాం.
- రాబోయే రోజుల్లో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతాం.
- నారాయణపేట ప్రజా పాలన ప్రగతి బాట సభలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి













నారాయణపేట,ఫిబ్రవరి 21, (నగర నిజం ):కేవలం 12 నెలల్లో రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఈ విషయంలో ప్రతిపక్షాలతో చర్చకు సిద్ధమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా పర్యటన సందర్భంగా దాదాపు 1000 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పక్ పల్లి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.ఆడ బిడ్డలకు ఆలంబన ఇవ్వాలని దేశంలో ఎక్కడ లేని విధంగా నేడు మహిళా సమాఖ్యాల ద్వారా పెట్రోల్ బంక్ నడిపించుకునే విధంగా పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం 10 సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల ప్రజలను విస్మరించిందని విమర్శించారు. తిరిగి ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేశాక ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసుకొని ఈరోజు నారాయణపేట నుంచి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. అవసరం అనుకుంటే నియోజకవర్గానికి 5 వేలకు పెంచుతామని పేర్కొన్నారు. హైదారాబాద్ రాష్ట్రానికి పాలమూరు జిల్లావాసి బూర్గుల రామకృష్ణ రావు తొలి ముఖ్యమంత్రి గా పనిచేస్తే దాదాపు 7 దశాబ్దాల తర్వాత తిరిగి పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందన్నారు. ఈ అవవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెనకబడ్డ ఈ పాలమూరు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటానని హామి ఇచ్చారు. పాలమూరు జిల్లా గుండా సంవత్సరానికి 811 టి.యం.సి ల నీరు పోతుంటే పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయకుండా జిల్లాను ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. పాలమూరు జిల్లా తెలంగాణ రాష్ట్రంలో లేదా అని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, తుమ్మిళ్ల, ఆర్.డి ఎస్, కల్వకుర్తి, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా 10 ఏళ్లు నిర్లక్ష్యం చేశారని ఎద్దేవా చేశారు. పైగా పోతిరెడ్డి పాడు, ముచ్చుమర్రి ప్రాజెక్టుల ద్వారా రాయలసీమకు నీళ్లు తరలించుకుపోయేందుకు అవకాశం కల్పించారని పరోక్షంగా మాజీ సీఎం కే సి ఆర్ ను ఉద్దేశించి విమర్శించారు. మక్తల్, కొడంగల్, నారాయణపేట ప్రాజెక్టు నిర్మాణానికి 2014లో కోట్లాడి మంజూరు చేయిస్తే తనపైన ఉన్న కోపంతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా ఆపేశారని అన్నారు. ఇప్పుడు తన హయాంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉదండాపూర్, పాలమూరు రంగారెడ్డి, ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు, తాగునీరు అందిస్తామని హామి ఇచ్చారు. లగ చర్లలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తే అడ్డుకున్నారని, పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసుకుంటే ఎందుకు అక్కసు వెళ్లగక్కుతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి కేవలం 12 నెలలు పూర్తి అయ్యిందని, భారాస ప్రభుత్వం చేసిన 10 సంవత్సరాల పాలన, కేంద్రంలో 12 సంవత్సరాల మోడీ ప్రభుత్వం పాలన పై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని, నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజల పై ఉందని అన్నారు. ఈ సభలో పాల్గొన్న రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఆగష్టు 1, 2024 న సుప్రీం కోర్టు ఇచ్చిన సూచనల మేరకు 120 రోజుల్లో విజవంతంగా కుల గణన పూర్తి చేయడం జరిగిందని దానితో పాటు వర్గీకరణ పూర్తి చేసి అన్ని విధాలుగా వెనుకబడిన మాదిగ కులానికి 9.7 శాతం రిజర్వేషన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు మాత్రమే అవుతుందని ఈ 14 నెలల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేశామని తెలిపారు. 10 సంవత్సరాల పరిపాలన చేసిన గత ప్రభుత్వం 8 లక్షల కోట్లు అప్పు చేసి మరో 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులు పెట్టి ఇచ్చిన హామీలు ఏమయ్యిందినని అడుగుతున్నారని అన్నారు. అభివృద్ధి విషయంలో వేదిక ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అంతకు ముందు నారాయణపేట శాసన సభ్యులు చిట్టెం పర్ణికా రెడ్డి, మంత్రులతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నారాయణ పేట జిల్లాలో దాదాపు 967 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.56 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన వైద్య కళాశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. 130 కోట్ల అంచనా వ్యయంతో వైద్య కళాశాల నూతన హాస్టల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ కు శంఖుస్థాపన చేశారు.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనం, 40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 100 పడకల యూనిట్ కు శంఖుస్థాపన చేశారు.రూ. 5.58 కోట్ల వ్యయంతో నిర్మించిన ధన్వాడ, నారాయణపేటలో నిర్మించిన రూరల్ పోలీస్ స్టేషన్ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. 1.23 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించే పెట్రోల్ బంక్ ను ప్రారంభోత్సవం చేశారు.295 కోట్ల అంచనా వ్యయంతో తుంకిమెట్ల నారాయణపేట రోడ్, కోటకొండ మద్దూరు రోడ్ అభివృద్ధి పనులు, అప్పక్ పల్లి గుండిమాల్ రోడ్, మద్దూరు లింగాల్ చెడ్ రోడ్ లలో హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.193 కోట్ల నిధులతో గుల్బర్గా కొడంగల్ , రావులపల్లి మద్దూరు, కొస్గి దౌల్తాబాద్ రోడ్డు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.రూ.12.70 కోట్ల నిధులతో నారాయణపేట నియోజకవర్గ పరిధిలో సి.ఆర్.ఆర్. రోడ్లకు శంఖుస్థాపన చేశారు.రూ, 7 కోట్లతో మరికల్ లో నిర్మించిన మండ్లపరిషత్ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డి.జి.పి జితేందర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, , నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

- రామోజీ ఫిలింసిటీలో ఇండ్ల స్థలాలు కేటాయించాలి
- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి సీపీఐ(ఎం) వినతి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 ( నగరనిజం ) : రామోజీ ఫిలింసిటీలో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. రామోజీ ఫిలింసిటీలో ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... 2007 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం రామోజీ ఫిలింసిటీ లోని నాగన్నపల్లి సర్వే నెంబర్ 189, 203లో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాల సమస్యను రెవెన్యూ అధికారులు, రామోజీ యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు వెంటనే ఇంటి స్థలం చూపించి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే రూ.5 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇంటి స్థలం లేని పేదలకు 60 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. పేదలకు ఇచ్చిన ఇంటి స్థలం రామోజీ యాజమాన్యం ఆ స్థలం తమకు అనుకూలంగా ఉందని ఆ స్థలం బదులు ఇంటి స్థలాలకు వేరే సర్వే నెంబర్లలో భూమిని కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ కి మార్చి 2023లో వ్రాతపూర్వక లెటర్ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ అది కాగితాల వరకే పరిమితమై ఉందన్నారు. రామోజీ యాజమాన్యం పేదలకు వేరే చోట లేఅవుట్ చేసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు సౌకర్యంతో డవలప్మెంట్ చేసి ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి మళ్లీ మాట మార్చిందన్నారు. గత 17 సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం లబ్ధిదారులు పోరాటం చేస్తున్న అధికారులు స్పందించటం లేదన్నారు. రామోజీ యాజమాన్యం వారు చర్చలకు వస్తామని చెప్పి చర్చలకు రావడం లేదన్నారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలాల్లోనే వారికి ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పందిస్తూ పేదల ఇండ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి, పరిష్కారం చేసి అర్హులైన లబ్ధిదారులందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణ బాధ్యతలను కూడా రామోజీ యాజమాన్యం చూసుకునే విధంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సామెల్, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, పంది జగన్, మండల కమిటీ సభ్యులు ఆమనగంటి వెంకటేష్, సిహెచ్ నరసింహ, ఏ. నరసింహ, నాయకులు మాదుగుల కరుణాకర్ రెడ్డి, పి.యాదయ్య, జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు బాసట
- తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి
- బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 ( నగరనిజం ) : సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు బాసటగా నిలుస్తున్నాయన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 4 వ వార్డుకు చెందిన పార్యం రంగారెడ్డికి రూ.45 వేలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం వారు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయని ద్వారా ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో కవరేజ్ లేని వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అభాగ్యుల పాలిట ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ అన్నారు. కాబట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం బాధితులు ఎమ్మెల్యేకు, తాజా మాజీ కౌన్సిలర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్సవ్ 2025 పేరుతో జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్



మొయినాబాద్,21(నగర నిజం): ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో పోటీతత్వం నిర్వహించడం విద్యార్థులకు విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని జాతీయ షేర్ టీఎంటీ టెక్నికల్ మార్కెటింగ్ డైరెక్టర్ రాజు సింగ్ బిస్తా అన్నారు. మండల పరిధిలోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్సవ్ 2025 పేరుతో జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్టును శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజుసింగ్ బిస్తా పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యతో సాంకేతిక, సంస్కృతిక క్రీడారంగాల్లో రాణిస్తున్నప్పుడే వారిలో విజ్ఞాన నైపుణ్యం పెంపొందుతుందని సూచించారు. ఇటువంటి ఫెస్టు ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎక్స్పోజర్ సృజనాత్మకత కృషి పెరుగుతుందన్నారు. సాంకేతిక, సంస్కృతిక క్రీడల వలన పాల్గొన్న ఆయా కళాశాలలో విద్యార్థుల్లో కలయిక యువ మనస్సులను సత్సంబంధాలు, స్నేహాన్ని పెంపొందించేందుకు సామర్థ్యాన్ని అన్వేషించడానికి మంచి కార్యక్రమం అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆయా కళాశాలల్లోని విద్యార్థులు పాల్గొనడంతో వారికి వారు నెట్వర్క్ స్నేహ సంబంధాలు పెంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న రెండు రోజుల ఫెస్టో ఆయా రాష్ట్రాల నుంచి వందకు పైగా ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. పద్మజ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఫెస్ట్ కార్యక్రమంలో ఉత్సవ్ కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. పద్మజ, అకాడామిక్ కోఆర్డినేటర్ శ్రీలత, అడ్మినిస్ట్రేట్ అధికారి వెంకటాచలం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జె.రమేష్ బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించాలి కొత్తకుర్మ సత్తయ్య



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 ( నగరనిజం ) : ప్రతి ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించాలని టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని రైతు సేవా సహకార సంఘం తమకు చెందిన 10 ఆస్తులకు సంబంధించి మున్సిపల్ పన్ను రూ.8,66,604 రూపాయలు చెక్కు రూపంలో రాష్ట్ర టీజీకాబ్ వైస్ చైర్మన్, సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య శుక్రవారం మున్సిపల్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ... ప్రతి పౌరుడు సకాలంలో పన్ను చెల్లించాలని కోరారు. పన్నుల ద్వారా దేశం, రాష్ట్ర అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో రైతు సేవా సహకార సంఘం సీఈవో వై.రాందాస్, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉచిత పరిశోధన నైపుణ్యాల శిక్షణా కార్యక్రమం ముగింపు




**హైదరాబాద్ / నగరనిజం :** హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 నుండి 21 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిశోధన నైపుణ్యాలపై ఉచిత ఏడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం భవనంలోని ఈ-తరగతి గదిలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా వాణిజ్య విభాగాధిపతి ప్రొఫెసర్ కె. కృష్ణ చైతన్య పాల్గొన్నారు. కెమిస్ట్రీ శాఖకు చెందిన డాక్టర్ ఆర్. రోహిణి వక్తగా వ్యవహరించారు. కేంద్ర సంచాలకులు ప్రొఫెసర్ సి.వి. రంజని, సమన్వయకర్త డాక్టర్ పి. మురళీధర్ రెడ్డి, పరిశోధకులు, విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల అధ్యాపకులు హాజరయ్యారు.ఈ శిక్షణ కార్యక్రమం ప్రధానంగా పరిశోధకుల సామర్థ్యాలను పెంపొందించడం, పరిశోధనను సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన నైపుణ్యాలను అందించడం, పరిశోధన వ్యాసాలను ప్రచురించేందుకు మార్గదర్శనం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏడు రోజుల పాటు సాగిన శిక్షణలో పరిశోధన పరిచయం, ప్రతిపాదనలు, థీసిస్ రచన, సాహిత్య సమీక్ష నైపుణ్యాలు, గణాంక విశ్లేషణ, పరిశోధన గుర్తింపు, ప్రచురణా మార్గదర్శకాలు, నైతిక ప్రమాణాలు, మౌలికత ఉల్లంఘన నివారణ తదితర అంశాలపై నిపుణులు ఉపన్యాసాలు అందించారు.ముగింపు సమావేశంలో ప్రొఫెసర్ కె. కృష్ణ చైతన్య పరిశోధన వ్యాస రచనలో నైతిక ప్రమాణాల ప్రాముఖ్యతను వివరించారు. మౌలికత ఉల్లంఘన విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని, పరిశోధనలో నిబద్ధత పాటించడం అవసరమని తెలిపారు. సైబర్ మౌలికత ఉల్లంఘన సహా వివిధ రూపాల గురించి వివరించారు.ప్రొఫెసర్ సి.వి. రంజని, డాక్టర్ పి. మురళీధర్ రెడ్డి శిక్షణలో పాల్గొన్నవారిని అభినందిస్తూ, ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని పరిశోధనలో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. పాల్గొన్నవారు ఈ కార్యక్రమంపై ప్రోత్సాహకరమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చివరిగా ధ్రువపత్రాల పంపిణీతో కార్యక్రమం ముగిసింది.

# గురుకులాల్లో ప్రవేశానికి పరీక్షలపై విలేకర్లతో మట్లాడిన చేవెళ్ల సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ మాలతీ




మొయినాబాద్,21(నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో రేపు 23వ తేదీన విద్యార్థుల ప్రవేశం కోసం రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని చేవెళ్ల సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సివల్ మాలతీ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి 6,7,8,9 తరగతుల్లో ప్రవేశానికై ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికి ఆదివారం 23వ తేదీన చేవెళ్ల సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం తోల్ కట్ట సమీపంలో గల ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఉదయం 9.30 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అదే విధంగా హాల్ టికెట్తో పాటు అప్లికేషన్, ఆధార్ కార్డు, బోనోఫైడ్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తెచ్చుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ పరికరాలు పరిక్ష కేంద్రంలోకి అనుమతించబడవని విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష కేంద్రం వద్ద సహకరించాలని తెలియజేశారు.

# బి.ఎన్. రెడ్డి నగర్‌లో పరమేశ్వర మహాదేవ్ ఆలయ ప్రారంభోత్సవం



బి.ఎన్. రెడ్డి నగర్‌లోని వినాయక హిల్స్ కాలనీలో జాట్ సమాజ్ ట్రస్ట్ మరియు జాట్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పరమేశ్వర మహాదేవ్ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మహాదేవుని ఆశీస్సులను పొందారు.కార్యక్రమంలో జాట్ కమ్యూనిటీ అధ్యక్షుడు దూద్రం బాబ్లా, సభ్యుడు గౌతమ్ సేటు, పార్టీ డివిజన్ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ పవన్ రెడ్డి సహా అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు. ఆలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు నిర్వహించగా, భక్తులు భారీగా హాజరై భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, భవిష్యత్తులో ఆలయాన్ని భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# నారాయణపేట మెడికల్ కళాశాలకు చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు

- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి





నారాయణపేట,ఫిబ్రవరి 21, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని వైద్య విద్య పేద ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని, అంతర్జాతీయ స్థాయిలో మంచి వైద్య సేవలు చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పేట జిల్లాలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణపేట నియోజకవర్గం కోసం దివంగత మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి ఎంతో కష్టపడ్డారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పేట జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన మెడికల్ కళాశాలకు దివంగత మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి పేరు ను పెట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహ, మంత్రి జూపల్లి కృష్ణారావు, శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ, నారాయణ పేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, వంశీకృష్ణ, ఈర్లపల్లి శంకర్, కుంభం శివకుమార్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ బండి వేణుగోపాల్, సూర్య మోహన్ రెడ్డి, చిట్టెం సత్యరెడ్డి, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి, అధ్యక్షులు బేలగొంది వీరన్న, నాయకులు హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి



**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికీ శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెంపర్ణికా రెడ్డి ఆధ్వర్యంలో పుష్పగుచ్చములతో స్వాగతం పలికారు.**

# "డిజిటల్ అరెస్ట్" మోసం భగ్నం సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు

సైబరాబాద్, 21 ఫిబ్రవరి (నగర నిజం ) :సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సెప్టెంబర్ 2024లో నమోదుచేసిన కేసు (ఎఫ్ఐఆర్ 6817/2024) కింద బీఎన్ఎస్ సెక్షన్లు 204, 318(4), 335, 338, 336(3), 340(2) మరియు ఐటీ చట్టంలోని 66-డి సెక్షన్ ఆధారంగా 82 ఏళ్ల రిటైర్డ్ ఇంజినీర్ చేసిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో బాధితుడిని మోసగాళ్లు "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసం చేసి భారీ మొత్తంలో రూ.1.38 కోట్లను బదిలీ చేయించుకున్నారు.మోసపోయిన విధానం:బాధితుడికి ం91 9907433363 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి తాను ఎస్‌బీఐ ప్రతినిధిని అని చెప్పి, ఆయనపై మనీ లాండరింగ్ కేసు నమోదైందని భయపెట్టాడు. అనంతరం బాధితుడిని వాట్సాప్ ద్వారా మరో నకిలీ ముంబై సైబర్ క్రైమ్ అధికారి (ం91 9912150357) తో కనెక్ట్ చేసి, ఆయన ఆధార్ వివరాలు సేకరించారు. మోసగాళ్లు ఒత్తిడి తీసుకువచ్చి, మనీ లాండరింగ్ కేసులో ఇరుక్కుంటారని భయపెట్టి రూ.1,38,60,000/- ను వివిధ బ్యాంకు ఖాతాలకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు.సైబరాబాద్ సైబర్ క్రైమ్ బృందం నిందితుల బ్యాంక్ ఖాతాలను గుర్తించి, ప్రధాన నిందితులను పట్టుకునే ప్రయత్నం ప్రారంభించింది.అరెస్టైన నిందితులు శంకర్ గణేష్ అద్దెక్కలం (వయసు: 46) - తిరుచిరాపల్లి, తమిళనాడు. (బ్యాంక్ ఖాతాలను సరఫరా చేసిన వ్యక్తి),ఇలంచెళియాన్ సత్యవేల్ (వయసు: 45) - తమిళనాడు. (బ్యాంక్ ఖాతా హోల్డర్) తప్పించుకున్న నిందితులు: జెస్మిన్ మొండల్, సచిన్, ముత్తుకుమార్, సలీంస్వాధీనం చేసుకున్న సొత్తు: 2 మొబైల్ ఫోన్లు

- **ప్రజలకు హెచ్చరిక:**

అకస్మాత్తుగా డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం (ఆధార్, బ్యాంక్ ఖాతా నంబర్, ఓటీపీ) కోసం వచ్చిన కాల్స్‌పై అప్రమత్తంగా ఉండండి.కాల్ చేసిన వ్యక్తిని లేదా సమాచారం నిజమా కాదా అనేది సంబంధిత సంస్థల ద్వారా ధృవీకరించుకోండి.డబ్బు లేదా వ్యక్తిగత వివరాలను అడిగే అనుమానాస్పద నంబర్లను బ్లాక్ చేసి, రిపోర్ట్ చేయండి.వాట్సాప్, టెలిగ్రామ్, లేదా ఇమెయిల్ ద్వారా వచ్చిన అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండండి.

- **సమాచారానికి సంప్రదించండి:**

సైబర్ నేరాల గురించి మరిన్ని వివరాల కోసం లేదా మీరు ఏదైనా ఆన్‌లైన్ మోసాన్ని అనుమానిస్తే, జాతీయ హెల్ప్‌లైన్ 1930 ను సంప్రదించండి లేదా మీ సమీప పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయండి.

# ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సభ సమావేశం విజయవంతం

- సీఎం సభ సమావేశానికి భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు
- భారీ ఎత్తున తరలివచ్చిన మహిళలు
- మరికల్ నుండి నారాయణపేటకు మోటార్ సైకిల్ ర్యాలీ







నారాయణపేట,ఫిబ్రవరి 21, (నగర నిజం ):తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు మరియు కార్యక్రమాల రూపొందించి చేస్తుందని, అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా సంక్షేమంలో సరికొత్త అధ్యయనం సృష్టించేలా మన ప్రజా ప్రభుత్వం దృష్టి సారించిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సభ సమావేశానికి నారాయణపేట, మక్తల్ నియోజకవర్గం భారీ ఎత్తున ప్రజలు తరలి రావడం జరిగింది. ముఖ్యమంత్రి సభ సమావేశానికి మహిళలు భారీ ఎత్తున హాజరు కావడంతో సీఎం రేవంత్ రెడ్డి, చిట్టెం పర్ణిక రెడ్డిలు మహిళ లను ప్రజలను చూసి సంతోషించారు. మరికల్ మండల కేంద్రం నుండి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రం వరకు భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# దేవరకద్ర జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

- మండల గౌరవ అధ్యక్షుడిగా సీనియర్ రిపోర్టర్ చంద్రశేఖర్
- అధ్యక్షుడిగా రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా పొద్దుటూరి శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక



ఫిబ్రవరి 21 (నగరనిజం ప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర,కౌకుంట్ల,మండలాల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడిగా రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దేవరకద్ర మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్సి ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి ఎల్లా స్వామి, ప్రచార కార్యదర్శి ప్రాణేశ్ చారి, ముఖ్య సలహాదారుడు శ్రీనివాసులు, కోశాధికారి గా ఎండి యాకుబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మండల అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటు పడతానన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను ,అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చినా, అన్యాయం జరిగిన మనందరం కలిసికట్టుగా పని చేసుకుందామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు రాజేందర్ గౌడ్,ఎండి షఫీ, రఘువీర్,ఓయూ నరేష్ ,సంతోష్, మల్లేష్ ,ప్రశాంత్,రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# హయత్ నగర్-1 డిపోలో సిబ్బందికి శక్తి శిక్షణ తరగతులు





హయత్‌నగర్/నగరనిజం : హయత్ నగర్ -1 డిపోలో ఆర్టీసీ సిబ్బందికి శక్తి శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రాంతీయ (రీజినల్) నిర్వాహక అధికారి (మేనేజర్) సుచరిత పాల్గొని ప్రసంగిస్తూ, సిబ్బందిలో ఉన్న నైపుణ్యాన్ని మెరుగుపరచడం మరియు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న సవాళ్లను ఎదుర్కొనేలా ప్రిపేర్ చేయడం లక్ష్యంగా నిర్వహణ (మేనేజింగ్) సంచాలకుడు (డైరెక్టర్) సజ్జనార్ ఆదేశాల మేరకు అన్ని డిపోలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం అమలైనప్పటి నుండి ఆర్టీసీ అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతోందని, అయితేప్రయాణికుల రద్దీ పెరిగినప్పటికీ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఆర్టీసీ బస్సులకు పోటీగా అనేక ప్రైవేట్ వాహనాలు రోడ్లపై సంచరిస్తున్నా, ప్రయాణికుల భద్రతను ముఖ్యంగా పరిగణనలోకి తీసుకుని విధులు నిర్వహించేందుకు ఈ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. డిపో నిర్వాహక అధికారి (మేనేజర్) జలగం విజయ్ మాట్లాడుతూ, సిబ్బంది విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే విధానాలు, విధులు ముగిసిన తర్వాత ఆరోగ్య పరిరక్షణ, ఆహారపు అలవాట్లు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతుల్లో సహాయ నిర్వాహక అధికారి (మేనేజర్)లు విజయకుమారి, సత్తయ్య, మైస. నరేష్, మైపాల్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి



నారాయణపేట జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని పేట ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు ఎలాంటి ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత నాగురావు నామాజీ, నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, నాయకులు మనోహర్ గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్, పేట జిల్లా సిపిఎం నాయకులు కాశీనాథ్ సిఐటియు నాయకులు బలరాం జర్నలిస్టులు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీ, మంచి నడవడికను నేర్పేది మాతృభాషా ఒక్కటే

- సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్
- సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో మాతృభాషా దినోత్సవ వేడుకలు




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (నగరనిజం) : నీతి, నిజాయితీ మంచి నడవడికను నేర్పేది మాతృభాషా ఒక్కటేనని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఇబ్రహీంపట్నం సమీపంలోని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ శేకర్ బాబు మాట్లాడుతూ... మన జీవితంలో మాతృభాషా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. తల్లి భాషాలేనిదే మానవ జాతికి వికాసం లేదన్నారు. మాతృభాష మన భావాలను, సంస్కృతిని, సాంప్రదాయాలను ముందుకు తీసుకువెళ్లే మార్గం అన్నారు. ఒక వ్యక్తి తన మాతృభాషలో భావాలను స్పష్టంగా వ్యక్త పరచగలుగుతాడని అన్నారు. మాతృభాషలో నేర్చుకునే విద్య మనకు సులభంగా అర్థమవుతుందన్నారు. పరిశోధన ప్రకారం విద్యార్థులతో మాతృభాషలో చదువుకోవడం ద్వారా బాగా అర్థం చేసుకొని సృజనాత్మకంగా ఆలోచించగలుగుతారని పేర్కొన్నారు. ఆంగ్లంలో మాట్లాడుతూ తెలుగు భాషపై పట్టు కోల్పోతున్నారని, తెలుగు భాష మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుపుతాయని, ప్రతి ఒక్కరూ కన్న తల్లిని, ఉన్న ఊరును తెలుగు భాషను ప్రేమించాలని కోరారు. తెలుగు భాషాను అందరూ ప్రేమించాలన్నారు. భాష ఏదైన భావం ఒక్కటేనని, అందుకే మాతృభాషను ప్రేమించి, మాతృభాష గౌరవాన్ని పెంచాలని సూచించారు. దేశ భాషలందు తెలుగు లెస్సా అంటూ తెలుగు భాష ఔనత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్, ఐఐసీ ఇంఛార్జి డాక్టర్ లక్ష్మీదేవి, హెచ్ఓడీస్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై గళమెత్తుతా?

- ప్రతి టీచర్ కు కనీస వేతనం అందేలా కృషి
- బీమా, హెల్త్ కార్డుల కోసం పోరాడుతా
- ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీగా గెలిపించండి
- మండలిలో మీ హక్కుల కోసం గొంతెత్తుతా
- బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య



హైదరాబాద్ ఫిబ్రవరి.21(నగరనిజం న్యూస్): ఒక్క అవకాశం ఇచ్చి, ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేటు స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులు, కాలేజీల్లో పనిచేసే లెక్చరర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య తెలిపారు. ప్రైవేటు టీచర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం అందాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లో ఆయన పలువురు ప్రైవేటు స్కూళ్ల టీచర్లు, లెక్చరర్లతో సమావేశమై మాట్లాడారు. "ప్రైవేటు పాఠశాలలో పనిచేసే వారికి జీవిత బీమా, హెల్త్ కార్డుల సౌకర్యం లేదు. ఎప్పుడైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న ప్రైవేటు టీచర్ల సంక్షేమానికి కృషి చేయాలి"అని ఆయన గుర్తు చేశారు. మహిళా ఉద్యోగస్థులకు 180 రోజుల జీతంతో కూడిన ప్రసూతి సెలవుల మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నట్లుగానే తమకు కూడా బీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కనీస వేతనాలు అందేలా చూడాలని ప్రైవేట్ స్కూల్ టీచర్లు, కాలేజీల లెక్చరర్లు ఎంతో కాలంగా కోరుతున్నారని, ప్రభుత్వాలు వారి మొరను ఆలకించడం లేదన్నారు. తనకు ఓటు వేసి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై మండలిలో పోరాటం చేస్తానని మల్క కొమరయ్య హామీ ఇచ్చారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న 60 శాతం మంది టీచర్లు, లెక్చరర్లు.. ఉద్యోగ భద్రత, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలకు నోచుకోకుండా బతుకు బండిని నెట్టుకొస్తున్నారని తెలిపారు. గత బీఆర్?ఎస్? ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు టీచర్ల గోడు వినడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రైవేటు కాలేజీలకు సంబంధించిన ఫీజురియింబర్స్ మెంట్, ట్యూషన్ ఫీజులు చెల్లించడంలో కూడా ప్రభుత్వం జాప్యం చేస్తోందని మండిపడ్డారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్య విధాన పరిషత్ కమిషనర్

- రోగులకు అందుతున్న వైద్య సేవల గురుంచి అడిగి తెలుసుకున్న కమిషనర్



తూప్రాన్, ఫిబ్రవరి,21. మన కర్తవ్యం ప్రతినిధి.తూప్రాన్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఉదయం తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ జే. అజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తూప్రాన్ ఆసుపత్రికి వచ్చిన ఆయన ఆస్పత్రి లోని ఔట్ పేషంట్స్, ఇన్-పేషంట్స్, ఫార్మసీ, ల్యాబ్ విభాగాలను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్, సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఫిబ్రవరి 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల కోసం అన్ని పకడ్బందీ ఏర్పాట్లు



మెదక్ బ్యూరో/ నగర నిజం,21 శుక్రవారం మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన ఏర్పాట్లుపై అన్ని ఆయా జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు పాటించాల్సిన నియమాలు వివరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ స్లిప్పులు పంపిణి సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని. మెదక్ జిల్లా వ్యాప్తంగా ,ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు-21 ఉండగా ,1347 మంది ఓటర్లు, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈనెల 11 వ తారీఖున పీవోస్, ఏపీవోస్ ట్రైనింగ్ నిర్వహించుకున్నామని, 21-02-2025 రోజునరెండో విడతగా పీవోస్ ఏపీవోస్ఓపిఓస్ ట్రైనింగ్ పూర్తి అయిందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్స్ విషయంలో 22 మందినినియమించుకున్నామని తెలిపారు.మైక్రో అబ్జర్వర్కు శిక్షణ ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో సంబంధిత , ఎన్నికల విభాగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తతకు దారి తీసిన ప్రేమ జంట వివాహం

- రక్షణ కల్పించాలంటూ శంషాబాద్ ఏసీపీని ఆశ్రయించిన ప్రేమ జంట
- అమ్మాయి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మహేశ్వరంలో మిస్సింగ్ కేసు నమోదు
- ప్రేమ జంటను మహేశ్వరం పీఎస్ కు తరలించడానికి పోలీసులు ప్రయత్నం
- పోలీసు వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగిన యువకుడి కుటుంబ సభ్యులు, బంధువులు
- ఆందోళనకు మద్దతు పలికిన వివిధ రాజకీయ పక్షాల నేతలు
- పరిస్థితి ఉద్రిక్తతం, ఆందోళన కారులను చెదరగొట్టిన పోలీసులు
- యువతి సఖి సెంటర్ కు తరలింపు









రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ వద్ద ఓ ప్రేమ జంట వివాహం ఆందోళనలు...ఉద్రిక్తతకు దారితీసింది. ప్రేమ వివాహం చేసుకున్న ఓ జంట తమకు రక్షణ కల్పించాలంటూ శంషాబాద్ ఏసీపీని ఆశ్రయించింది. అయితే అమ్మాయి కుటుంబ సభ్యులు మహేశ్వరం పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే ప్రేమ వివాహం చేసుకున్న జంట సాయి గణేష్, ఐశ్వర్య శంషాబాద్ పోలీసులను ఆశ్రయించిన విషయం తెలుసుకున్న ఇరు వర్గాల కుటుంబ సభ్యులు ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదైన నేపథ్యంలో పోలీసులు ప్రేమ జంటను మహేశ్వరం పోలీస్ స్టేషన్ కు తరలించడానికి ప్రయత్నించారు. దీంతో అబ్బాయి కుటుంబ సభ్యులు పోలీస్ వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. ఇద్దరు మేజర్లు అయినందున రాత్రివేళ పోలీస్ స్టేషన్ కు తరలించాల్సిన అవసరం ఏంటంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. కలకలం రేపిన ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఈ ఘటనకు సంబంధించిన వివరాలు....పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన సాయి గణేష్ మహేశ్వరం మండలం లోని డబిల్ గూడ గ్రామానికి చెందిన ఐశ్వర్య గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇద్దరు కులాలు ఒకటే అయినప్పటికీ అమ్మాయి సబ్ కాస్ట్ వేరే కావడంతో అమ్మాయి కుటుంబ సభ్యులు పెళ్లికి అంగీకరించలేదు. దీంతో సాయి గణేష్, ఐశ్వర్య ఇంట్లో ఎవరికీ చెప్పకుండా గురువారం నాడు ఇంటి నుండి పారిపోయి హైదరాబాద్ లోని ఆర్య సమాజ్ లో వివాహం చేస్తున్నారు. అయితే మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదైన నేపథ్యంలో ప్రేమ జంట శుక్రవారం సాయంత్రం శంషాబాద్ ఏసీపీ కే శ్రీనివాసరావును ఆశ్రయించారు. తమకు కుటుంబ సభ్యుల నుండి ప్రాణహాని ఉందంటూ రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకున్నారు. ఈ తరుణంలో శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు మహేశ్వరం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ప్రేమ జంటను మహేశ్వరం పోలీస్ స్టేషన్ కు తరలించడానికి శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ఇదిలా ఉండగా ప్రేమ జంట శంషాబాద్ ఏసీపీని ఆశ్రయించినట్లు తెలుసుకున్న ఇరు కుటుంబాలు పెద్ద ఎత్తున ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. అంతేకాకుండా ఇరు వర్గాలకు మద్దతుగా వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు సైతం రంగంలోకి దిగి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో దీంతో ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఇరు వర్గాలు రాజకీయ ఒత్తిళ్లకు దిగినట్లు తెలుస్తోంది.అయితే రాత్రి 9-30 గంటల ప్రాంతంలో మహేశ్వరం పోలీసులు ప్రేమ జంటను పోలీసు వాహనంలో తరలించడానికి ప్రయత్నించడంతో సాయి గణేష్ కుటుంబ సభ్యులు బంధువులతో పాటు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు పోలీసు వాహనాలను అడ్డుకున్నారు. ఇద్దరు మేజర్లు ఇష్ట పూర్వకంగా పెళ్లి చేసుకున్నప్పుడు రాత్రి వేళల్లో మహేశ్వరం పోలీస్ స్టేషన్ కు ఎలా తరలిస్తారు అంటూ ఆందోళనకు దిగారు. ఐశ్వర్య కుటుంబ సభ్యుల నుండి ప్రారహాని ఉందంటూ ప్రేమ జంట పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించినప్పుడు మహేశ్వరం కు తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆందోళనకారులు పోలీసులను నిలదీశారు. ప్రేమ జంటను రాత్రి వేళల్లో పోలీస్ స్టేషన్ కు తరలిస్తే సహించేది లేదంటూ భీష్మించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఆర్జీఐఏ ఇన్స్పెక్టర్ బాలరాజు సారథ్యంలోని పోలీసుల బృందం ఆందోళన కారులను చెదరగొట్టారు. ఆందోళనకారులు శాంతిస్తే ప్రేమ జంటను ఇక్కడే ఉంచుతామని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రేమ జంటను పోలీసు వాహనం నుండి కిందకు దింపి పోలీస్ స్టేషన్ లోపలికి తరలించారు. అనంతరం యువతి ఐశ్వర్యను సఖీ హెూమ్ కు తరలించిన పోలీసులు... సాయి గణేష్ ను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. రేపు ఉదయం మరోసారి పిఎస్ కు రావాలని సూచించారు. దీంతో ఆందోళన సద్దుమణిగింది.

నగరనిజం

22 శనివారం,ఫిబ్రవరి,2025

# రైతువేదికలో వరి సేకరణపై అవగాహన కార్యక్రమం



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్ రైతువేదికలో వరి సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ముఖ్యఅతిథిగా సివిల్ సప్లై అధికారి సురేష్ రెడ్డి , మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి , ఏవో స్రవంతి , అగ్రికల్చర్ అధికారులు నరేందర్ గౌడ్, సచిన్ ఏపీఎం, ఆరే దీక్షిత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఆరు జిల్లాల్లో పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను విద్యాశాఖ కార్యదర్శి

- యోగితా రానా హైదరాబాద్ నుండి జూమ్ మీటింగ్





మెదక్ బ్యూరో/నగర నిజం:21 ఫిబ్రవరి–2025శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ జూమ్ మీటింగ్లో పాల్గొన్నారు. విద్యాశాఖ సెక్రెటరీ యోగితారాన కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పై పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన 06 జిల్లాల జిల్లా కలెక్టర్లకు జూమ్ మీటింగ్ ద్వారా పలు సూచన చేస్తూ కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నారాయణపేట, మేడ్చల్, భూపాలపల్లి, ఈ ఆరు జిల్లాల్లో ఒకో జిల్లాకు ఆరు పాఠశాలను ఎంపిక చేసి అమలు చేయాలన్నారుప్రాథమిక స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు పెంపుకై పిల్లలు చదవడం రాయడం సంబంధించి కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి ఈ ల్యాబ్ లో కుత్రిమ మేధా సాఫ్ట్వేర్ను పొందుపరిచి విద్యార్థిని, విద్యార్థులు చదవడం రాయడం ఇటువంటి సామర్థ్యాలు పెంపొందించుటకై విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. కృత్రిమ మేధతో విద్యార్థులు ఎలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోగలిగే లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ను కూడా నిర్మించవచ్చని చెప్పారు.ఈ జూమ్ మీటింగ్లో పాల్గొన్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసే విధానం దీనికి కావలసిన వసతులు సమీకరించుకుని జిల్లాలోని 06 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన తూప్రాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మనోరాబాద్ మండలం కాళ్ల కళ్ళు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నర్సాపూర్ నెంబర్ –02 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నిజాంపేట్ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల, మాసాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసిన ఆరు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకుని మానిటరింగ్ చేయడం జరుగుతుందని విద్యాశాఖ సెక్రెటరీ యోగితా రానా కు కలెక్టర్ వివరించారు.

## డ్రగ్ స్టోర్ ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆరోగ్య కేంద్రాలకు సకాలంలో మందులు సరఫరా జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని డ్రగ్ స్టోర్, మెదక్ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



మెదక్ బ్యూరో/ నగర నిజం,21 ఫిబ్రవరి–2025. డ్రగ్ స్టోర్ ను పరిశీలించి , స్టోర్ ద్వారా ఏ ఏ మందులు సరఫరా అవుతున్నాయి , మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.. మెదక్ ఏరియా ఆసుపత్రిలో వ్యాధి నిరోధక టీకాల నిలువ చేయు గదిని ప పరిశీలించారు, 18 సంవత్సరాల నిండిన వారికి కంటి పరీక్ష చేయు విధానాన్ని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు, కలెక్టర్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకున్నారు. అనంతరం ఫిజియోథెరపీ సెంటర్ సేవలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు , డిప్యూటీ కార్యాలయాన్ని పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, డెంటల్ విభాగాన్ని పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలు ప్రణాళిక బద్ధంగా విస్తృత పరచాలని, అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు నిల్వ ఉంచుకోవాలని, జిల్లా డ్రగ్ స్టోర్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందులు సరఫరా జరుగుతుందని తెలిపారు,జిల్లాలోని అన్ని PHCలలో 100% ఇమ్యునైజేషన్ సేవాలందించాలన్నారు.. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు.PHCలలో డెలివరీలను మెరుగుపరచాలని, ప్రభుత్వ డెలివరీలను పెంచడం ద్వారా సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ శివదయాల్, డాక్టర్ శివరాం, యునైజేషన్ అధికారిని మాధురి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు 27న సెలవు



మెదక్ బ్యూరో/నగర నిజం ఈనెల 27న జరగనున్న కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 27న రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించింది అన్నారు. కావున ఉద్యోగులు 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.

# పురుడు పోసుకున్నతెలంగాణ బిసి జర్నలిస్ట్ ఫోరమ్

- భవిషత్ కార్యాకరణ కు హడ్ హక్ కమిటీ ఎన్నిక



హైదరాబాద్ ఫిబ్రవరి 21 (నగర నిజం న్యూస్ )తెలంగాణా లో బిసి జర్నలిస్ట్ ల ఐక్యతకు పునాదులు పడ్డాయి . తాజాగా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ పురుడు పోసుకుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లో బిసి జర్నలిస్ట్ ల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా పలు అంశాలపై కూలంకషంగా చర్చించారు. బవిషత్ కార్యాకరణ కు హడ్ హక్ కమిటీ ఎన్నిక జరిగింది.గౌరవ సలహా దారులుగా సినీయర్ జర్నలిస్టులు అంబటి సురేందర్ రాజు, కే వేణుగోపాల్,కైలాష్,కార్యనిర్వాహక అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్,ప్రసిడెంట్ గా నీలం వెంకన్న, వైస్ ప్రసిడెంటగా ఇంద్రశేన్, ప్రధాన కార్యదర్శిగా బద్దోళ శ్రీధర్ యాదవ్, కో ఆర్డినేటర్గా దొమ్మాట వెంకన్న, ఆర్గనైగింగ్ కార్యదర్శిగా మహేశని లక్ష్మయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యల మీద అనేక చర్చలు ప్రస్థావించారు. ముఖ్యంగా మండల్, జిల్లా స్థాయిలో ఫోరం బలోపేతానికి కృషి చేయాలనీ,తీర్మానం చేశారు.

# ప్రేమ జంటను విడదీస్తే ఖబర్దార్

- ప్రేమ పావురాలకు అండగా నిలిచిన వివిధ రాజకీయ పక్షాల నేతలు
- ప్రేమ జంటకు మద్దతుగా ఆర్జీఐఏ పీఎస్ వద్ద ఆందోళన చేపట్టిన కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నేతలు









రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(నగరనిజం ప్రతినిధి):ప్రేమ జంట వివాహం నేపథ్యంలో తలెత్తిన ఆందోళనకు శంషాబాద్ లోని వివిధ రాజకీయ పక్షాల నేతలతో పాటు కుల సంఘాల నేతలు మద్దతు ప్రకటించారు. మేజర్లు ఇద్దరు ఇష్టపడి ప్రేమ వివాహం చేసుకున్నప్పుడు కేసులు ఎలా నమోదు చేస్తారంటూ నాయకులు పోలీసుల తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. ప్రేమ జంటను విడదీస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు.ఈ ఘటన రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన సాయి గణేష్, మహేశ్వరం మండలం లోని డబిల్ గూడ గ్రామానికి చెందిన ఐశ్వర్య ప్రేమ వివాహం చేసుకొని రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించారు. అయితే ప్రేమ వివాహం చేసుకున్న యువకుడు శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ వాసి కావడంతో రాజకీయాలకు అతీతంగా నాయకులంతా ఏకమై ప్రేమ జంటకు అండగా నిలిచారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ, దండోరా నేతలు రాచమల్ల చిట్టిబాబు, రాచమల్ల రమేష్, మంగలారం రత్నం, బీఆర్ఎస్ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, గులాబీ పార్టీ సీనియర్ నేతలు చిన్న గండు రాజేందర్, రాచమల్ల జయసింహ, మంచర్ల హరికృష్ణ, రాచమల్ల రమేష్, చిన్నగండు భాస్కర్, గుంటి చరణ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు లక్ష్మయ్య (పెద్ద గోల్కొండ మాజీ సర్పంచ్), గుంటి ప్రవీణ్ కుమార్ అలియాస్ మిట్టు, మహమ్మద్ నజీర్ బాయ్, పెద్దగండు శ్రీధర్ తదితర నేతలు ప్రేమ జంటకు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు శంషాబాద్ ఆర్.జీ.ఐ.ఏ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని ప్రేమ జంటకు మద్దతుగా ఆందోళనలో చేపట్టారు. మేజర్ అయిన సాయి గణేష్, ఐశ్వర్య ప్రేమ వివాహం చేసుకున్నారని, ప్రేమ జంటను విడదీస్తే సహించేది లేదని ఈ సందర్భంగా నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. రాజకీయ ఒత్తిళ్లతో పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేయరాదని నాయకులు విజ్ఞప్తి చేశారు.మాదిగలకు పోలీసులు న్యాయం చేయరా అని వారు నిలదీశారు.

### మందకృష్ణ దృష్టికి ప్రేమ జంట గొడవ

ప్రేమ జంట ప్రేమ వివాహం గొడవ నేపథ్యంలో ఈ విషయాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లారు మద్దిలేటి మాదిగ. మహేశ్వరం పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తొలగ్గి ప్రేమ జంటను విడదీయాలని చూస్తే మందకృష్ణ మాదిగ సారథ్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మద్దిలేటి మాదిగ తీవ్రంగా హెచ్చరించారు.

## ఓటర్ల సమావేశం లో పాల్గొన్న కేంద్ర మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు , టీచర్స్ ఎంఎల్సీ అభ్యర్థి కొమరయ్య ,బిజెపి తెలంగాణ ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ , మెదక్ బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,మెదక్ జిల్లా ఇంచార్జ్ మురళి గౌడ్ ,



మెదక్ బ్యూరో/నగర నిజం: ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ పట్టణంలో నిర్వహించిన ఓటర్ల సమావేశం లో పాల్గొన్న కేంద్ర మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు , టీచర్స్ ఎంఎల్సీ అభ్యర్థి కొమరయ్య ,బిజెపి తెలంగాణ ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ , మెదక్ బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,మెదక్ జిల్లా ఇంచార్జ్ మురళి గౌడ్ , సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి , బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ , జిల్లా నాయకులు, మోర్చా నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎంఎల్సీ ఓటర్లు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు మెదక్ పట్టణంలో మీడియాతో మాట్లాడిన ముఖ్యంశాలు

సీఎంలు మారారే గానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మేధావులు గెలిపించి సత్తా చాటాలన్నారు. ఎన్నికల తరువాత ప్రజా సమస్యలపై ఉద్యమబాటలో పయనిస్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిలో దూసుకుపోతుందో చూస్తున్నారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్, తెలంగాణలో అవినీతి, అక్రమ ప్రభుత్వాల చేతకాని విధానాల వల్ల కనీసం జీతాలివ్వలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీల మాట దేవుడెరుగు, కనీస హామీలను కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో 14 నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణను అప్పులకుప్పగా మార్చాయని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మండిపడ్డారు.

### దశ, దిశను సూచించే ఎన్నికలు..

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర దశ దిశను సూచించే ఎన్నికలని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ లో శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులతో జరిగిన మీట్ అండ్ గ్రీట్ లో పాల్గొని ప్రసంగిస్తూ బీఆర్ ఎస్, కాంగ్రెస్ విధానాలను తూలనాడారు. మేధావులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, రైతులు, రైతు కూలీలు, మహిళలు, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో చతికిలపడిందని ఎద్దేవా చేశారు.నిరుద్యోగ భృతి రూ. 4వేలు, మహిళలకు రూ. 2500, ప్రతీ దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు, రైతులు, రైతు కూలీలకు ఆదుకుంటామన్న హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీలిచ్చి ఇప్పుడు వారిని కనీసం కలవడం కూడా లేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చినవి, చేసినవన్నీ మోసపూరిత హామీలేనని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇంకేం లేవన్నది తేలిపోయిందని కేంద్రమంత్రి విమర్శించారు.

### దివాళా తీసిన ఆర్థిక పరిస్థితి ..

తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని, ఉద్యోగులకు జీతాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఐదు డీఏలపై మాట్లాడే పరిస్థితి లేదన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల కుప్పగా మార్చిందని అదే దిశలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మోసపూరిత హామీలు, అహంకారపూరిత చర్యలు, అధికార దుర్వినియోగం తప్ప ఇరు ప్రభుత్వాల పాలనలో మార్పు ఏమీ లేదన్నారు. మార్పు వచ్చిందంటే కేవలం కేసీఆర్, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కుటుంబాల్లోనే వచ్చిందని విమర్శించారు. రాష్ట్రాన్ని గాడిన పెట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

### ప్రజాతీర్పు బీజేపీ వైపే..

ఈ శాసనమండలి ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ వైఫల్యానికి వ్యతిరేకంగా రానుందని బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఈ మార్పులో విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు కీలక పాత్ర పోషించి మోదీ ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకోవాలని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయంతో తమ పార్టీకి మరింత మద్ధతు లభిస్తుందని దీంతో మరింత బలపడి ప్రభుత్వాల మెడలు వంచే ఉద్యమబాటలో పయనిస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం



# మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి

• యాచారం ఎంపీడీఓ నరేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 ( నగరనిజం ) : విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి ఆదేశించారు. యాచారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట రూంను, వాష్ రూమ్స్, బెడ్ రూమ్స్, హాస్టల్ గదులు, తదితర పరిసరాలను ఆయన పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వంట సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్ గదులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. విద్యార్థులకు త్రాగునీరు నిత్యం అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. విద్యార్థుల పట్ల సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. ఆయన వెంట వసతి గృహ ఉపాధ్యాయులు తదితరులున్నారు.ం

# బడంగ్పేట్ బిజెపి నాయకుల విలేకరుల సమావేశం



బడంగ్పేట్, ఫిబ్రవరి 21 (నగర నిజం) : రంగారెడ్డి జిల్లా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిజెపి పార్టీ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండించారు. బడంగ్పేట్ ప్రాంతంలో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్నాయని, కాలనీల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు కమిషనర్కు వినతిపత్రం అందజేశారు.బిజెపి పార్టీ నాయకుడు నడకుడ యాదగిరి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆమె అనుచరుడు పెద్ద బావి ఆనంద్ రెడ్డి నాలాను కబ్జా చేసి ఫంక్షన్ హాల్ నిర్మించారని ఆరోపించారు. కాలనీల డ్రైనేజీ వ్యవస్థను నాశనం చేయడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు.బడంగ్పేట్ బిజెపి క్లస్టర్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, "నాలను కబ్జా చేశారని బిజెపి నాయకులపై బిఆర్ఎస్ పార్టీ ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలను వల్లించినట్లుగా ఉంది," అని ఎద్దేవా చేశారు. తమ వారసుల భూములపై అక్రమంగా ఫంక్షన్ హాల్ నిర్మించడం తగదని, ఈ విషయాన్ని బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే అనుచరుడు ఆనంద్ రెడ్డిని సవాలు విసిరారు.మహేశ్వరం నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పై వ్యక్తిగత దూషణలను మానుకోవాలని హెచ్చరించారు. నాలాను కబ్జా చేసి నిర్మించిన ఫంక్షన్ హాల్ను తొలగించి, ఎస్ఎన్డీపీ నాలా, శివ సాయి నగర్ డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చూపాలని బడంగ్పేట్ కమిషనర్, టిపిఓ, జిల్లా కలెక్టర్ను కోరారు.

# పాత ఇంటికి మరమ్మత్తులు చేస్తుండగా జెసిబి సాయంతో కూల్చారు

**తమకు న్యాయం చేయాలని ఎంపీడీవోకు బాధితుని దర్శన్ గౌడ్ వినతి**







మొయినాబాద్ ఫిబ్రవరి 21(నగరనిజం) : మండల పరిధిలోని చాకలిగూడ గ్రామంలో తాను నిర్మించుకుంటున్న ఇంటిని అక్రమంగా కూల్చివేశారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ చాక లిగూడ గ్రామానికి చెందిన బాధితుడు ఎప్పటినుంచో నివాసం ఉంటున్న మా ఇంటికి మరమ్మతులు చేసుకుంటుండగా అన్యాయంగా పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు కలిసి దౌర్జన్యానికి పాల్పడ్డారని జెసిబితో వచ్చి తమ ఇంటిని కూల్చి వేశారని నాకు న్యాయం చేయాలని బాధితుడు చాకలిగూడ నివాసి దర్శన్ గౌడ్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఇళ్లు నిర్మాణంలో ఉన్నప్పుడు కూల్చి వేయడంతో తనకు ఆస్తినష్టం జరిగిందని, నాకు న్యాయం చేయాలని పోలీసులను కోరుతూ దర్శ న్ద్ గౌడ్ విజ్ఞప్తి చేశారు దాంతోపాటు ఎంపీడీవో సంధ్యకు వినతి పత్రం అందజేశారు గతంలోనే మాజీ సర్పంచ్ వడ్ల వెంకటయ్య చారి 2009లో ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్ ఇవ్వడం జరిగిందని, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తన ఇంటిని కూల్చివేసినందుకు నష్టపరిహారం ఇప్పించాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు ఈ సం దర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి న్యాయం చేయాలని గ్రామంలో గ్రామసభ నిర్వహించి సమస్యను పరిష్కరించాలని బాధితుడు కోరాడు న్యాయం జరిగేనిచో పై అధికారుల దగ్గరికి వెళ్లడం జరుగుతుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.


# నాగోల్ బండ్లగూడలోని ఇంద్రప్రస్థ కాలనీ రోడ్ నెంబర్ 5-ఈ లో అమ్మకానికి సిద్ధంగా ఇండిపెండెంట్ హౌస్



**HOUSE FOR SALE**
101sq.yds North Facing
Indraprastha Colony Rd No - 5E
9848667047

నాగోల్ /నగర నిజం : నాగోల్ మెట్రో స్టేషన్ నుండి 15 నిమిషాల కూత వేటులో 5 కిలోమీటర్ల పరిధిలో నాగోల్ బండ్లగూడలోని ఇంద్రప్రస్థ కాలనీ రోడ్ నెంబర్ 5-ఈ లో 101 స్క్వేర్ యార్డ్స్ నార్త్ ఫేసింగ్ లో ఉన్న ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా హౌస్ ఓనర్ మాట్లాడుతూ 717 ఎస్ఎఫ్టి, 22ఐ 41.6 డైమెన్షన్ తోని టూ బెడ్ రూమ్ సింగల్ ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఇక్కడ గజం 85,000 నడుస్తుందని దాని ప్రకారమే 85 లక్షలకు విక్రయిస్తామని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ ఇండిపెండెంట్ హౌస్ ను సొంతం చేసుకోవాలంటే 9848667047 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# మహేశ్వరంలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించని వ్యాపారస్తులు




**బట్టల షాపుల్లో మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్న వైనం**

**వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలంటున్న వివిధ గ్రామాల ప్రజలు**

మహేశ్వరం ఫిబ్రవరి 20 (నగరనిజం)వ్యాపారస్తులు ధనార్జనే లక్ష్యంగా సొమ్ము చేసుకుంటున్నారు.కాని ప్రజలకు మాత్రం కనీస సౌకర్యాలు కల్పించడంలో బట్టల వ్యాపారస్తులు వెనుకాడుతున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఎన్నో వ్యాపార సంస్థలు జోరుగా నడుస్తున్నాయి, ముఖ్యంగా బట్టల వ్యాపారస్తులు పెళ్లిళ్ల సీజన్లో లక్షలు సంపాదిస్తుంటారు.

పెళ్లి బట్టల కోసం వచ్చిన ప్రజలు ఉదయం నుండి రాత్రి పది నుండి పదకొండు గంటల వరకు కూడ అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అలాంటి సమయంలో ప్రజలకు మూత్రశాలలు అందుబాటులో లేకపోవడంతో మహిళాలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వ్యాపారస్తులు మాత్రం కనీసం మూత్రశాలలు మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపిస్తున్నారు. మూత్రశాలలు అడగలేని పరిస్థితిలో ముఖ్యంగా మహిళలు మూత్రం ఎక్కడ విసర్జించాలో తెలియక చెప్పుకోలేక రోగాల బారిన పడుతున్నామని ఆరోపిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా మహేశ్వరం గ్రామపంచాయతీ అధికారులు స్పందించి బట్టల షాపులను తనిఖీ చేసి ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాట చేసేల వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులను వివిధ గ్రామాల నుండి వస్తున్న ప్రజలు కోరుతున్నారు.

**బట్టల వ్యాపార సంస్థల్లో మూత్రశాలలు అందుబాటులో లేకపోతే ముఖ్యంగా మహిళలకు తీవ్ర ఇబ్బందిగా మారుతుంది శుభకార్యాల కోసం అవసరమైన వస్తువులు తీసుకోవడానికి ముఖ్యంగా మహిళలు వస్తుంటారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కావున వ్యాపారస్తులు ప్రజలకు కనీస సౌకర్యాలు అయినటువంటి మూత్రశాలలు త్రాగునీరు ఏర్పాటు చేసే విధంగా వ్యాపార సంస్థల యజమానులకు నోటీసులు అందజేస్తాం.**

**మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యదర్శి, సుజాత**

# పెద్ద అంబర్పేట్ లక్ష్మారెడ్డి పాలెం లోని వెంకటేశ్వర కాలనీలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న 267 గజాల స్థలం



పెద్ద అంబర్పేట్/నగర నిజం : అబ్దుల్లాపూర్మెట్ పరిధి పెద్ద అంబర్పేట్ లక్ష్మారెడ్డి పాలెం లోని వెంకటేశ్వర కాలనీలో విజయవాడ హైవే కి ఒక నిమిషం కూత వేటులో ప్లాట్ నెంబర్ 92, సర్వేనెంబర్ 583 లో నార్త్ ఫేసింగ్ తో ఉన్న 267 గజాల స్థలం అమ్మకానికి సిద్ధంగా ఉంది. ఈ మేరకు ల్యాండ్ ఓనర్ మాట్లాడుతూ సరైన అప్రూవల్స్ తో ఈ స్థలం అమ్మకానికి సిద్ధంగా ఉందని అన్నారు. దీనిని అవధాని లేఅవుట్ అంటారు. 267 గజాలు 40 ఐ 60 డైమెన్షన్ తో 30 ఫీట్ రోడ్డుతో కూడిన ఈ స్థలాన్ని విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ 50వేల గజం నడుస్తుందని దాని ప్రకారమే ఈ స్థలాన్ని విక్రయిస్తామని తెలిపారు. అన్ని సదుపాయాలకు నేషనల్ హైవేకు దగ్గరగా ఉన్న, ప్రకృతికి దగ్గరగా ఉన్న ఈ స్థలాన్ని సొంతం చేసుకునేందుకు 9848667047 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

**PLOT FOR SALE**
267sq.yds North Facing
Laxmareddy Palem
583/92. Venkateswara Colony
9848667047